ANDHRA PRADESH
18 JUN

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*(Part II-Proceedings other than Questions and Answers)*

## OFFICIAL REPORT

---

Seventh day of the Twelfth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the 1st August, 1961*

The House met at Half Past Three of the Clock

*(Mr Speaker in the Chair)*

## *QUESTIONS AND ANSWERS*

(See Part I )

### *ADJOURNMENT MOTION*

*re Fast by Sri B V K Gowd*

మిస్టర్ స్పీకర్ (శ్రీ) బసవ మానయ్యగారు Tappers Co operative Societies లో ఏవో లోపాలున్నాయని వాటిని సవరించడానికి Sri B V K Gowd, అనే ఆయన ఆమరణాంతం ఉపవాసం చేస్తున్నారనీ చాలా బలహీనంగా ఉన్నారని దాని విషయం గురించి adjournment motion ఇచ్చారు నేను యిదివరకే చెప్పాను ఏ విషయంగాని ఉపవాసం చేయడంవల్ల దానిని అసెంబ్లీలో పుచ్చుకోమని ఒక మనిషి ఉపవాసంచేసి యావత్తు ప్రభుత్వాన్ని democracy ని అంతా తన యిష్టంవచ్చినట్లు బలాత్కారం చేయడం జరగదని నేను కొత్తగా వచ్చినప్పుడే ఆ ruling ఇచ్చాను ఎప్పుడుకూడా ఉపవాసాలు గురించి

ఇక్కడ తీసుకురాకుండా న్యాయాన్యాయాల గురించిమాత్రం యిక్కడ చర్చించుకో వచ్చు కనుక దీనిని నేను కొట్టివేస్తున్నాను

శ్రీ బసవమానయ్య (అంగోల్) ఉపవాసం గురించి చెప్పను Co-operative Societies గురించి చెప్పుతాను

మిస్టర్ స్పీకర్ దానిగురించి వేరే ఇంకా వ్రాయండి న్యాయం ఏదో అన్యాయం యేదో చూస్తాము అంతేగాని ఉపవాసంచేసి బలత్కారం చేస్తామంటే గవర్నమెంటు అంతా నాశనం కావలసిందే So, we should not take care of it in a democracy There are other methods, agitation, discussion, motion, ఎన్నో మార్గాలున్నాయి అంతేతప్ప ఉపవాసం మార్గంకాదు So long as I am here, I will not allow it

## *CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE*

### *re Strike by the Workers in a Factory in Nellore*

మిస్టర్ స్పీకర్ తరువాత రూలు 74 క్రింద యెల్లమందారెడ్డిగారు strike in a Cigar Factory గురించి notice యిచ్చారు

*శ్రీ జి ఎల్లమందారెడ్డి (కనిగిరి) Assistant Labour Commissioner ముందు నెల్లూరులో చుట్టల Factory కార్మికులు ఒక agreement కు వచ్చారు వారు agreement కు వచ్చిన తరువాత దానిని యజమానులు violate చేసినారు దానివల్ల strike జరిగింది Agreement ను యజమానులు చేసుకొని violate చేసిన సందర్భంలో ప్రభుత్వము కొంచెము తీవ్రంగా చర్యలు తీసుకొనవలసిన అవసరం ఉన్నది కనుక యీ విషయంలో మంత్రిగారు యేమైనా చెపుతే విందామని నా అభిప్రాయం

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ యన్ రామచంద్రారెడ్డి) గౌరవ సభ్యులు యల్లమందారెడ్డిగారు Rule 74 క్రింద నా దృష్టికి యేదైతే తీసుకువచ్చారో ఆ విషయంలో ఆనాడు workers కు కొన్ని అన్యాయాలు జరిగినమాట నిజమే వాళ్లందరికి minimum wages విషయంలో గాని working hours విషయంలో గాని సెలవులు leaves విషయంలోగాని management వారు న్యాయంగా

చేయడం లేదు దానిని గురించి ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని చెప్పారు కాని strike ఆ కారణం చేతనుంచి జరగలేదు అని మనవి చేస్తున్నాను ఇప్పుడు అక్కడ నలుగురు workers ను dismiss చేసినారు వారిని reinstate చేయాలని వాళ్లు strike లోకి వెళ్ళడం జరిగిందనే విషయం బహుశ గౌరవ సభ్యులకు సక్రమంగా తెలిసి ఉండదేమో అనుకుంటాను వాళ్ళ dismissal గురించి వాళ్లు strike చేస్తున్నారే గాని ఇతర conditions గురించి కాదు జనవరి నెలలో వాళ్ళు కొన్ని demands కొరకు try చేసారు అప్పుడు Labour Officer గారు conciliation చేసి వాళ్ళ demands కొన్నిటిని concede చేయడము అప్పుడు వాళ్ళ తగాదాలను విరమించడం జరిగింది ఆ Factory సక్రమంగా పనిచేస్తున్నది కాని ఇప్పుడు ఈ four workers ను dismiss చేసిన కారణంగా మళ్లీ ఇప్పుడు వాళ్లు strike కు వెళ్ళారు ఆ four workers కు dismiss చేయడానికి కారణం ఆ labourers వాళ్ళ తగాదాలు పెట్టుకొని కొట్టుకొన్నారు దానినిగురించి ఆ నలుగురిని dismiss చేయడంవలన Union వాళ్ళు strike కు వెళ్ళారు దానివలన ఆ factory close చేసే పరిస్థితి ఏర్పడింది అప్పుడు ప్రత్యేకంగా Labour Officer మధ్యవర్తిత్వంవహించి పరిష్కారం చేయవలసిందిగా ఇక్కడినుంచి ఆయనకు ఉత్తరువులు జారీ చేయబడినాయి అతని చర్య ఫలితంగా వాళ్ల strike withdraw చేసుకొన్నారు వాళ్ళనుకూడా reinstate చేయడం జరిగింది ప్రస్తుతం యేమీ తగాదా లేదని మనవి చేస్తున్నాను

## *ANNOUNCEMENT*

*re — Election to the Committee on Subordinate Legislation*

Mr Speaker I have to announce to the House that the following candidates have been nominated for election to the Committee on Subordinate Legislation for the period of one year from 18th August 1961

1 Sri Rokkam Lakshminarasimham Dora,

2 Sri L Lakshmana Das,

3 Sri Gopalarao Ekbote,

4 Sri G Ramaswami Reddi,

5 Sri P V Rajeswara Rao,

6 Sri E Ayyapu Reddy,

7 Sri Beti Kesava Reddi,

8 Sri Md Dawar Hussain,

9 Sri J Ananda Rao,

10 Sri V Visweswara Rao,

11 Sri G Latchanna,

12 Sri D V Kondiah Chowdary

As the number of candidates validly nominated is equal to the number of vacancies to be filled, viz Twelve, I hereby declare them to have been duly elected to the Committee on Subordinate Legislation

Under Rule 193 of the Andhra Pradesh Legislative Assembly Rules, I hereby nominate Sri Rokkam Lakshminarasimham Dora to be the Chairman of the above Committee

## *POINT OF INFORMATION*

*re Discourtesy shown to certain M L As at the meeting held to inaugurate the Andhra Pradesh Law Commission*

*శ్రీ జి యలమందారెడ్డి : అధ్యక్షా ఒక మనవి ఉదయం లా కమిషన్ ఇనాగురేషన్ జరిగింది ఆ సందర్భంలో శాసన సభ్యులందరికి ఇన్విటేషన్సు పంపించారు దానికి నేనుకూడా హాజరు అయినాను ఆ సభలో ముందు నాలుగు రోస్ సీట్సు ఆర్డర్ ఆఫ్ ప్రిసెడెన్సు అనేది లేకుండ రిజర్వుచేసి లా డిపార్టుమెంటు సెక్రటరీస్ కుగాని యితర ఉద్యోగ బృందానికిగాని ఏర్పాటుచేసి మనిషి ఎత్తున పెద్ద పెద్ద కుర్చీలు వేసి, వాటివెనుక కాఫీహోటల్సులో ఉండే యినప కుర్చీలు వేసి వీటిల్లోకి శాసన సభ్యులను అందరినీ పంపారు తరువాత అక్కడ లోపలకు వెళ్లుటకు రెండు గేట్సు పెట్టారు మైన్ గేటులోనుంచి నల్లకోట్లు పొడుగు కోట్లు వేసుకొన్నవారిని వెళ్ళనిచ్చి తక్కిన

వారిని ప్రక్క దారిని రమ్మనమని ఏర్పాటు చెయటం యిది చాల ఇన్‌సల్‌టింగ్‌గా ఉన్నది లా మినిష్టరుగారు ఉపన్యాసము చెస్తుంటే నాకు వినబుద్ధికాలేదు లా అని చెప్పి ఇల్లీగల్‌గా ఆర్డర్ ఆఫ్ ప్రసిడెన్సు అనేది లేకుండ యింత ఇర్రెస్పాన్సిబుల్‌గా లా కమిషన్ ఓపెన్ చెస్తూ బిహావ్ చెస్తారని ఎప్పుడూ తలచలేదు లేకపోతే నేను అక్కడికి పోయి వుండేవాడినికాదు ఇది తమ దృష్టికి తీసుకు రావాలని అనుకొంటు న్నాను ఈ విషయం తమరు విచారం చేయించాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ ఏమి జరిగింది ?

శ్రీ బి యెంమందారెడ్డి అక్కడ సీట్సు ఏర్పాటు చెయుటలో సుమారు 100, 120 సీట్సు రిజర్వుడ్ అని బోర్డు పెట్టి సెక్రటరీస్‌కు డిప్యూటి సెక్రటరీస్‌కు వారికి కావలసిన ఉద్యోగులందరికి ఏర్పాటు చెసుకొన్నారు శాసన సభ్యులకు యింకా సాధారణ జనానికందరికి కలిపి వెనక కాఫీపలాటలులో ఉండే చిన్న ఇనప కుర్చీలు వేశారు రెండవది—మైన్ గేటు డిస్టింగ్విష్డ్ గెస్టులకని పెట్టి అక్కడ నుంచి నల్లకోట్లు, పొడుగుకోట్లు వేసుకొన్నవారిని రానీయటం తెల్ల చొక్కాలు పంచలు కట్టుకొన్న కాపతు మాబోటివారిని ప్రక్కన రెండో గేటు నుంచి పంపించటం - చాల జాగ్రత్తగా లా డిపార్టుమెంటువారు ఏర్పాటు చేశారు ఆర్డర్ ఆఫ్ ప్రిసిడెన్సు అనేది లేదు ఏదైనా ప్రైవేటు ఫంక్షన్ అయితే సరే - I don't worry కాని ప్రభుత్వం ఏర్పాటు చెసిన పబ్లిక్ ఫంక్షన్ సందర్భంలో యీ రకంగా చేయటం లా మినిష్టరుగారికి తెలుసునో లేదోనని, తరువాత టీపార్టీ జరిగి నప్పుడు యీ రకంగా చెయటం ఏమిటని ప్రొటెస్టు చెశాను దీనిని తమ దృష్టికి తెస్తు న్నాను అనేక సందర్భాలలో ప్రభుత్వంవారు అనేక ఫంక్షన్సు ఏర్పాటు చెయవచ్చు కాని యీ రకంగా డిస్క్రిమినేషన్ పద్ధతిలో చెయటం నాకు ఏ కుర్చీ యిచ్చారనేది కాదు నా పాయింట్ శాసన సభ్యులకు రెస్పెక్టుగా ఆర్డర్ ఆఫ్ ప్రిసిడెన్సు ప్రకారం ప్రభుత్వం సీట్సు ఏర్పాటు చెయవలెనా లేదా అనేది యిందులోని ముఖ్య విషయం అందువల్ల యిది తమ దృష్టికి తీసుకు వస్తున్నాను

మిస్టర్ స్పీకర్ లా మినిష్టరుగారు ఎక్కడ ఉన్నారు?

శ్రీ పి సుందరయ్య (గన్నవరం) లా మినిష్టరుగారు లేక పోతే యింకో మినిష్టరయినా సమాధానం చెప్పాలి

*విద్యాశాఖ మంత్రి (శ్రీ యస్ బి ఎ పట్టాభిరామారావు) రేపు తీసుకొండి వారేవచ్చి చెబుతారు

మిస్టర్ స్పీకర్ లేకపోతే వారు ఎచ్చేవరకు కొంచెం సేపు ఆపుదాం రేపు తీసుకొందాము ఉద్యోగస్థులకంటె ముందుగా లెజిస్లేటర్సుకు ప్రసిడెన్సు ఉండా అని నా కోరిక ఎవరో కొద్దిమంది ప్రధాన ఉద్యోగస్థులకు తప్ప తక్కినవారందరికంటె యీ శాసన సభ్యులకు ప్రసిడెన్సు ఉండాలి మినిస్టర్సుకు హైకోర్టు జడ్జెస్ కంటె ముందు ప్రసిడెన్సు ఉన్నది శాసన సభ్యులకు కూడ ఆర్డర్ ఆఫ్ ప్రిసిడెన్సు ఉన్నదని తోస్తుంది రేపు అది తీసుకవచ్చి చదువుతారు అటువంటిది జరిగినట్లయితే మనం సీరియస్ నోటీసు పుచ్చుకొనవలసినదే

Assembly is the highest democratic institution of the country All the power the highest sovereign power emanates from the people direct to the Legislature, direct to the elected members and it is from them that the Ministers get power and it is from the Ministers that the officials get the authority Therefore, I hope, the hon Ministers will kindly see that such things do not happen To morrow, I shall bring it to the notice of the hon Minister for Law and prevent such things hereafter It is good that you have brought it to the notice of this august House

## *PRESENTATION OF THE REPORT OF THE ANDHRA PRADESH REGIONAL COMMITTEE ON THE ANDHRA PRADESH (TELANGANA AREA) TENANCY AND AGRICULTURAL LANDS (VALIDATION) BILL 1961*

**Sri P Narasinga Rao (on behalf of Sri K Atchutha Reddy)* Sir, under Rule 154-K of the Andhra Pradesh Legislative Assembly Rules, I beg to present the Report of the Andhra Pradesh Regional Committee on the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Validation) Bill, 1961

*Mr Speaker* Report presented

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్: Half hour discussion సరిగా 7 గంటలకు పెడతాము 7 మొదలు 7 1/2 వరకు ఉంటుంది దానితో ముగియును 7 గంటలకు దయచేసి ఉండాలి 7 గంటలలోగా మిగతా business పూర్తి చేద్దాము.

* శ్రీ ఎ. సత్యనారాయణ (సామర్లకోట): మంత్రిగారు సిద్ధముగా ఉంటే మేము కూడ సిద్ధముగా ఉన్నాము. ఎజెండాలో చేర్చినట్లు చేస్తే మంచిది.

*శ్రీ పి. సుందరయ్య (గన్నవరం): ఈ బిల్లులన్నీ యీ రోజున పూర్తికాక పోవచ్చును. ఈ రోజున యీ బిల్లు తర్వాత District Boards (term extension) Bill, యీ రెండూ పూర్తి అయిన తరువాత Sugarcane Bill రేపు తీసుకుందాము.

మిస్టర్ స్పీకర్: నాకు అభ్యంతరం లేదు.

## MOTION

*re Incorporating Draft Rule 169 (3) in the Andhra Pradesh Legislative Assembly Rules*

**Sri S. B. P. Pattabhirama Rao (On behalf of the Chief Minister)*: Sir, I beg to move:

"Under Rule 203 of the Assembly Rules, I move that the following draft rule may be incorporated in the Andhra Pradesh Legislative Assembly Rules—

'169 (3)—if any money has been spent on any service during a financial year in excess of the amount granted by the House for that purpose, the Committee shall examine with reference to the fact of each case, the circumstances leading to such an excess and make such recommendation as it may deem fit."

*Mr Speaker* Motion moved (pause)

*Mr Speaker* Rule 169 deals with the functions of the Public Accounts Committee Sub rule (1) reads 'In scrutinising the Appropriation Accounts of the State and the reports of the Comptroller and the Auditor-General thereon, it shall be the duty of the Public Accounts Committee to satisfy itself -Sub rule (2) reads 'It shall also be a duty of the Public Accounts Committee—After this, the proposed sub-rule (3) will come

Public Accounts Committee కి authority యివ్వటం మంచిది ఎవరికీ ఆక్షేపణ ఉండదు ఇది లోక్ సభలో ఉన్నది అన్ని రాష్ట్రములో ఉండాలని వారి సలహా

The question is

"That the following draft rule may be incorporated in the Andhra Pradesh Legislative Assembly Rules—

'169 (3)—if any money has been spent on any service during a financial year in excess of the amount granted by the House for that purpose, the Committee shall examine with reference to the fact of each case, the circumstances leading to such an excess and make such recommendation as it may deem fit"

The motion was adopted

*GOVERNMENT BILLS*

*The District Boards and Panchayats (Andhra Pradesh Amendment) Bill, 1961*

* శ్రీ ఎ సుందరయ్య అధ్యక్షా ఈ లోకల్ లాండ్ సెస్సు కన్సాలిడేషన్ ఫండ్ లోకి వస్తుంది కాబట్టి అది టాక్సు క్రిందనే పరిగణించాలి అని నిన్న శ్రీ బ్రహ్మ

నందరెడ్డిగారు వాదించారు మీరు సుగర్ కేన్ సెస్సు బిల్లుపై చర్చ సందర్భంలో ఇది వరకు — సెస్సు ప్రత్యేకంగా ఒక పనికొరకు వసూలుచేయబడుతున్నది గనుక, అది కన్సాలిడేషన్ ఫండ్‌లో కలపబడదు గనుక మనీ బిల్లు కాదని రూలింగ్ ఇచ్చారు

మిస్టర్ స్పీకర్ పోయిన దఫా అప్పుడు వున్న మంత్రి గారు నాకు ఒక ఇన్ఫర్మేషన్ ఇచ్చారు అది యేమిటంటే — సుగర్ కేన్‌సెస్సు గనుక కన్సాలిడేషన్ ఫండ్ లోకి రాదు అని అన్నారు అది సెస్సు గనుక — ఆ బిల్లు మనీ బిల్లు కాదని నేను చెప్పిన మాట నిజము ఇప్పుడు కూడా అది కన్సాలిడేషన్ ఫండ్ క్రిందకు రాదని చెబుతున్నారు

శ్రీ పి సుందరయ్య అధ్యక్షా, ఈ లోకల్ లాండ్ సెస్సు — అది కన్సాలిడేషన్ ఫండ్ క్రిందకు రాదని అది సరాసరి లోకల్ బోర్డ్సుకు పంపించే డబ్బు కాబట్టి అది టాక్సు క్రిందకు రాదు అని మేము చెప్పటం జరిగింది ఆస్ట్రేలియన్ ఛీఫ్ జస్టిస్ ఇచ్చిన జడ్జిమెంట్ ఆధారంగా చేసుకొని ప్రభుత్వం జనరల్ రెవిన్యూ కోసం కాకుండా ప్రత్యేకంగా — ఎదన్నా ఒక ప్రత్యేక పనికోసం వేసినట్లయితే అది నార్మల్‌గా టాక్సు క్రింద పరిగణించటానికి వీలులేదు ఆ దృష్టితోనే మీరు సుగర్ కేన్‌సెస్సు టాక్సు క్రిందకు రాదని — అందుచేత అది మనీబిల్లు కాదని అన్నారు కాని సుగర్ కేన్‌సెస్సు డబ్బు కన్సాలిడేషన్ ఫండ్‌లో చూపిస్తున్నారు ఇది కన్సాలిడేషన్ ఫండ్ క్రిందకు రాకుండా కేవలం లోకల్‌బోర్డ్సు కొరకు మాత్రమే వసూలు చేస్తున్న డబ్బు ఆ డబ్బు వసూలు చేసి ట్రెజరీలో కట్టాలి ఆ డబ్బు ట్రెజరీ నుండి సరాసరి వారికి పోవాలి ఆ దృష్ట్యా చూసినపుడు లోకల్‌బోర్డ్సు పన్నులువేసి వసూలు చేయక పోయినా లోకల్ బోర్డ్సు కోసం ప్రభుత్వం వసూలుచేసి యీ కన్సాలిడేషన్ ఫండ్‌లో కలపకుండా విడిగా పెడుతున్నప్పుడు ఇది టాక్సుక్రిందకురాదు కన్సాలిడేషన్ ఫండ్‌లో అది జమచేయబడదని యీరోజు మినిస్టర్ గారుచెప్పారు కన్సాలిడేషన్‌ఫండ్‌క్రిందకు రానటువంటిది టాక్సు ఎట్లా అవుతుంది? అదిటాక్సు కానప్పుడు ఇది మనీబిల్లుక్రింద ఎట్లా వస్తుంది? ఆర్థిక మంత్రిగారిచ్చిన కరక్షన్‌దృష్ట్యా మీరిచ్చిన రూలింగ్‌నుమార్పు చేసుకొంటే బాగుంటుందని నేను విజ్ఞప్తిచేస్తున్నాను ఇది కన్సాలిడేషన్‌ఫండ్‌క్రిందకురాదని వారు తెలియచేశారు కన్సాలిడేషన్ ఫండ్ క్రిందకు రాకపోతే — అది టాక్సు క్రింద రాదని మీరు రూలింగ్ ఇచ్చారు టాక్సు క్రింద వసూలు చేస్తేనే అది మనీబిల్లు అవుతుంది లోకల్ బాడీస్‌కు ఇవ్వటానికి ప్రత్యేకంగా ఒక పనికొరకు — సెస్సు వసూలు చేస్తున్నప్పుడు అది టాక్సు క్రిందకురాదు కాబట్టి అదిమనీబిల్లు క్రిందకురాదు మనీబిల్లు అంటే ఏమిటో కాన్‌స్టిట్యూషన్‌లోని ఒక సెక్షన్‌లో తెల్పటం జరిగింది ప్రభుత్వం

ఒక పర్పస్ కొరకు సెస్సు వసూలు చేసి ఆ లోకల్ బాడీస్‌కు ఇవ్వటం జరుగుతుంది

నాకు తెలిసినంతవరకు house tax వసూలు చేసిన తర్వాత treasury లో జమకడతారు తరువాత Bank ద్వారా withdraw చేసుకోవాలి Government వసూలు చేసి తన Consolidated Fund లో నుంచి తీసుకోకుండా local boards cess క్రింద పెట్టడం జరుగుతుంది ఇందులో వసూలు చేసేదాని కోసం మనహాయించుకోవడం లేదు Local purpose కోసం ప్రభుత్వం వసూలు చేసినది Local purpose కోసం వసూలు చేస్తున్నది కాబట్టి tax క్రింద రాదు Money bill క్రింద వచ్చేదానికి వీలు లేదు Consolidated Fund లో రాదు సరాసరి పోతుందని గవర్నమెంటు చెప్పిన తర్వాత కొంత ఆలోచించాల్సి వుంటుందని కోరుతున్నాను Consolidated fund క్రింద రాదు కాబట్టి ruling ను మార్చుకోవలసి ఉంటుంది గవర్నమెంటు వసూలు చేస్తున్నప్పుడు అది general revenue క్రింద చూపిస్తారు Industrial income క్రింద చూపిస్తారు

On a much stronger ground than in the case of sugarcane cess, this Bill cannot be called a 'Money Bill'

*Mr Speaker* Article 199 (1) says For the purposes of this Chapter, a Bill shall be deemed to be a Money Bill if it contains only provisions dealing with all or any of the following matters, namely,

(a) imposition, abolition, remission, alteration or regulation of any tax tax అనే question ఉన్నది Consolidation అనేదిపోయింది Article 199(2)లో "by reason of abolition, అనేది remission, alteration or regulation of any tax by any local authority or body for local purposes' అని ఉన్నది The question is, whether tax is a cess or not No doubt, I gave a certain ruling about that point Cessను గురించి ఇందులో ఏమి చెప్పినట్లు లేదు

The Constitution has not said anything about it It is silent and left it to precedents and rulings of the Chair

Only the word 'tax' is mentioned The word 'tax' is mentioned in Article 199 of the Constitution If a tax is levied by a local authority for local purposes it shall not come under 'cesses' Then the question is what about 'cesses' Would 'cesses come under 'tax' or not? If it is a cess imposed, abolished or altered- it is altered here by any local authority or body for local purposes

*Sri P Sundarayya* 'Body' used in that Article means It may be any other authority apart from the local authority, in which case, the word 'body may mean also the 'governing body Otherwise, if local authority and local body should mean the same, where is the need to repeat the words there? It would be redundant Local body and local authority are terms used for different local self governing bodies And when the word 'body cannot be equated with the word 'authority', 'body' must mean something other than 'local authority' This body might include a Trust Board, Port Trust, or it may be a semi Government body or it may be a Government body Therefore, the main question is, whether it is levied or collected by a local authority The other important point is, for what purposes is it used? If it is used for local purposes-అనగా local Board Cess land Cess etc,అటువంటివి cent per cent local bodiesకు పోతాయి Even without deducting one pie towards collection charges, it has to be utilised for local purposes So under Article 199 (2), the terms 'local authority' or 'local body' should not be taken as the main consideration, but the main consideration should be whether it is for 'local purposes' or not It cannot be called 'tax under this definition, Consolidated Fund క్రింద రాక

పోయినప్పుడు local purposes కోసం వచ్చింది కాబట్టి అది 'tax' కాదు Money Bill క్రింద యిచ్చినది 'tax' క్రింద రాదు

*Mr Speaker* నేను ఇచ్చిన decision కూడ అదే Whether I should follow my previous ruling or I should differ from it is the point to be considered Here it came with the Governor's opinion In the other case, it came without the Governor s opinion అది ఒకటే తేడా ఉన్నది difference

శ్రీ ఎ సుందరయ్య Department వారి విషయంలో fail అయింది

మిస్టర్ స్పీకర్ Legal Department అభిప్రాయం మా ప్రాణ కొట్టెయ్యాలని లేదు

The opinion of the Legal Department has to be respected, but I can differ from that Likewise, even the Governor also can differ from the opinion of the Law Department In this case, the Governor has already given his opinion ఒక బిల్లు తీసుకువచ్చారు అది money bill కాదు అన్నారు So, they did not obtain the sanction of the Governor Governor did not express any opinion Merely they brought it as a Bill here Government said it is not a Money Bill, and therefore, it need not go to the Governor for his recommenation I agree with the Government's view

గవర్నరుగారి opinion లేకుండా నా దగ్గరకు వచ్చింది Money Bill కాదు అని Joint Select Committee కి పోవచ్చును Money Bill అయితే పోవచ్చును Cess కు tax కు భేదం ఉన్నది నేను ఇదివరకు decision ఇచ్చినమాట నిజమే I gave my decision on the ground that cess is different from tax

There is no question of 'consolidated fund It is levied by the Government It is a cess It is for 'local purposes' So if you ask me for the same opinion in this case, I should give the same opinion that it does not come under Money Bill If it does not come under 'Money Bill', it has to go to the Regional Committee But the Governor has already expressed his opinion that it is a cess If I confirm my previous opinion, it has to go to the Regional Committee If I differ from it and say 'I change my opinion and it is a money bill', I need not send it If I am doubtful, then I have to request the Governor to give his own decision Now that I am doubtful, I shall send it to the Governor You will get his opinion in a few days So when there is difference of opinion and when I am doubtful, let the matter go to the Governor and let him decide His opinion will come within 2 or 3 days, So I postpone consideration of this Bill for 3 or 4 days Meanwhile let the Government get theGovernor s decision

శ్రీ ఎ సుందరయ్య అధ్యక్షా ఇప్పుడిది రిజియనల్ కమిటీకి పంపంచాలా, లేదా అనేదైతే గవర్నరుకు—

మిస్టర్ స్పీకర్ నాకుకూడ doubt గా వుంది I shall send it to the Governor Let it come from him So I have decided రిజియనల్ కమిటికి పోవాలా, లేదా అనేదానికి సంబంధించి యిదివరకంటె opinion రైటా కాదా అనేది చూస్తే యిది అంతా సందిగ్ధంగా వుంది గనుక గవర్నరుగారికి పంపంచ వలయుననుకుంటున్నాను

Now after you have shown these facts to me నేను గవర్నరుగారికి పంపంచవలయు ననుకుంటున్నాను Let it go to the

Governor I have already given my decision I am not going to change it

శ్రీ పి సుందరయ్య అధ్యక్షా నేను చెప్పేది వినండి రిజియనల్ కమిటీకి పోతుందా లేదా అనేది ఆలోచిస్తే–

*Mr Speaker* I am not going to decide it now, because I feel some doubt I leave it to the Governor Governor may express his opinion His opinion may be better

ముఖ్యమంత్రి (శ్రీ డి సంజీవయ్య) నిన్న తమరు మనీబిల్లు అన్నారు మనీబిల్లు కాకపోయినా రిజియనల్ కమిటీకి పంపించవచ్చునని తమరు ఏమిచెప్పినా మేము శిరసావహిస్తాం రిజియనల్ కమిటీకి వెళ్ళాలా లేదా అనేదిదానిపై ఆధారపడి వుంది

*Mr Speaker* I have now decided and I request both parties to abide by it

శ్రీ డి సంజీవయ్య అసలు యిది మనీబిల్లు అవునా కాదా అనేది ముందు తేలుద్దాం

*Mr Speaker* After showing the new points, I am doubtful

శ్రీ డి సంజీవయ్య తమరు నిన్న యిది money bill అని సెలవిచ్చారు ఇవాళ అనుమానం వేస్తే అది వేరే సంగతి

*Mr Speaker* I am changing my opinion Let the Governor decide the whole thing I put it as 'doubtful' and send it to the Governor

శ్రీ డి కొండయ్య చౌదరి (కందుకూరు) మనీబిల్లుఅనేది consolidation fund క్రిందకు వస్తుందా రాదాఅనేది చూసిన తరువాతనే–

*Mr Speaker* Better it goes to the Governor I gave one week's time ఏ తారీఖున తీసుకుంటాము ?

ప్లానింగ్ శాఖామంత్రి (శ్రీ పి రంగారెడ్డి) గవర్నర్‌గారికి ఏ point పై పంపిస్తున్నారు?

*Mr Speaker* Whether it has to go before the Regional Committee? ఆ point పైన I am sending it to the Governor to decide whether this Bill has to go to the Regional Committee or not That is the point Let it be clearly understood Under the President's order, I say that it is a doubtful case Therefore, I send the Bill to the Governor to decide whether it should go to the Regional Committee or not Under that, as a preliminary thing he has to decide all other matters Because he has already given a decision that it is a money bill, let him decide it now మీకు ఎంత time కావాలి ?

శ్రీ పి రంగారెడ్డి రేపు పంపిస్తాం, ఎల్లుండి వస్తుంది, ఆ తరువాత పెట్టవచ్చు

శ్రీ డి కొండయ్య చౌదరి 8 వ తేదీగాని 9 వ తేదీనిగాని పెట్టండి

మిస్టర్ స్పీకర్ మనం 12 న వెళ్ళిపోతున్నాం ఎప్పుడు పెట్టుకునేది గవర్నమెంటు ఇష్టం

*Sri P Ranga Reddy* You can have it on 3rd or 4th

*Mr Speaker* So you can have it on 4th

శ్రీ పి సుందరయ్య నాకు కొన్ని ముఖ్యమైన పనులు వున్నవి 7 వ తారీఖున పెట్టవలసిందిగా కోరుతున్నాను

*Mr Speaker* It is posted to 7th evening

## *THE ANDHRA PRADESH DISTRICT BOARDS (EXTENTION OF TERM OF OFFICE OF MEMBERS) BILL 1961*

**The Minister for Planning (Sri P Ranga Reddy)* I beg to move

"That the Andhra Pradesh District Boards (Extension of Term of office of Members) Bill, 1961, as reported by the Regional Committee, be read a second time"

*Mr Speaker* Motion moved

*శ్రీ పి రాజగోపాలనాయుడు (తవనంపల్లి) ఈ బిల్లును గురించిన వివరాలు చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ పి రంగారెడ్డి వివరాలు వున్నాయి మొదటి రీడింగు కూడ అయింది ఇది పెద్ద విషయం ఏమీకాదు తెలంగాణాలో 9 జిల్లా బోర్డులు ఉన్నాయి కరీంనగర్ వరంగల్ ఖమ్మంమెట్టు అదిలాబాద్ మహబూబ్‌నగర్, హైదరాబాద్ మెదక్ నిజామాబాద్ నల్గొండ జిల్లాలున్నాయి అదిలాబాద్ హైదరాబాద్ మహబూబ్‌నగర్ మెదక్ జిల్లాలలో జిల్లాబోర్డుల term అయిపోయింది వాటి కాలం పొడిగించాలంటే క సంవత్సరం పొడిగించినా ఆసంవత్సరంలోపల reconstitute కావలసి వుండెను ఈలోపల పంచాయితీ సమితి జిల్లా పరిషత్తుల బిల్లు consideration లో వుండి అవి reconstitute కాకుండాపోయాయి ఆవే పంచాయితీ సమితులు జిల్లా పరిషత్తులు వచ్చేవరకు function చేశాయి అవి జిల్లా పరిషత్తులు ఏర్పడేవరకు పని చేశాయి కనుక ఆ పనిచేసిన కాలాన్ని అప్పుడు జరిగిన వ్యవహారాన్ని అంగీకరించే విధంగా యిది amending bill

*శ్రీ పి సుందరయ్య అధ్యక్షా, ఈ బోర్డులన్నీ చట్టానికి వ్యతిరేకంగా function చేశాయి డబ్బు ఖర్చు చేశాయి యూనివర్శిటీ సెనేటు ఎన్నికలలోను, కౌన్సిలు ఎన్నికలలోను పాల్గొన్నారు 1956–61 (వరకు) ఈ 5 ఏండ్లలోను చేసిన it legal పనులన్నిటినీ legalise చేయడానికి యీ బిల్లు తెచ్చారు Regional Committee అంగీకరిస్తే అంగీకరించి వుండవచ్చుననుకోండి అది వేరు సంగతి ఇది మాత్రం ప్రభుత్వానికిగాని ఒక శాసనసభకుగాని ప్రజాతంత్రానికిగాని ఆదర్శప్రాయమైన పద్ధతి కాదు అంతవరకైనా ప్రభుత్వం అంగీకరిస్తుందనుకొంటాను ఇటువంటివి ఇకముందు జరుగనివ్వము చట్టానికి వ్యతిరేకంగా జీవితాలు పొడిగించి చేసిన పనులన్నీ

టనీ retrospective effect తో legalise చేస్తామనే పద్ధతిని యికముందైనా చేయము అని ప్రభుత్వం తరపునుంచి ముఖ్యమంత్రిగారు చెప్పాలి మెజారిటీ వుంది Pass చేస్తారు అది వేరు విషయం పార్లమెంటరీ ప్రజాతంత్రములో ఏ విధంగా చూచినా యిది సరైనది కాదు ఇకముందైనా యిటువంటిని రాకుండా ప్రభుత్వం వాగ్దానం చేయాలని కోరుతున్నాను అట్లాకూడ చెప్పకుండా యిదే రకంగా చేస్తామని చెప్పితే మేము వ్యతిరేకించవలసి వుంటుంది పార్లమెంటరీ సాంప్రదాయం ప్రభుత్వ మర్యాద ప్రజాతంత్రం— వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని యికముందు యీ విధంగా చట్టాలు లేకుండా వీరి జీవితాలు పొడిగించము, అట్లా పొడిగించి అవి చేసిన పనులను validate చేసే పద్ధతి లేము అనేవిధంగా ఒక వాగ్దానం, ఏమీ ఈ శాసనసభముందు యిస్తుంటా లేదా ?

శ్రీ పి రంగారెడ్డి అధ్యక్షా ప్రతిపక్ష నాయకులు ఒక ప్రశ్న లేవదీశారు ప్రభుత్వానికి ఎప్పుడూ కూడ ఆ విధంగా చేయాలనే ఉద్దేశం వుండదు వాగ్దానం చేయడానికి నాకేమి అభ్యంతరం లేదు ప్రభుత్వ ఉద్దేశంకూడ అన్నీ సక్రమంగా చేయాలనే ఇటువంటి విషయాలు వచ్చినప్పుడు కళ్లుమూసుకొని ఏదో జరుగుతుందిలే అనుకోవడం కాదు కాని ఒక్కొక్కప్పుడు కొన్ని అవాంతర పరిస్థితులు ఏర్పడితే యీ విధంగా జరుగుతుంది కాని ప్రభుత్వం ఉపేక్షించడం గాని, యిటువంటి వాటిని ప్రోత్సహించడం గాని చేస్తుందని ఎప్పుడూ అనుకోనక్కరలేదు ఇకముందు యిటువంటివి జరగకుండా చూస్తాము

*Mr Speaker* The question is

"That the Andhra Pradesh District Boards (Extension of Term of office of Members) Bill, 1961, as reported by the Regional Committee, be read a second time"

The motion was adopted

## CLAUSE 2

**Sri P Ranga Reddy* I beg to move

"That in Clause 2, for the expression 'the Hyderabad District Boards Act 1955 (Hyderabad Act I of 1956)' substitute the expression 'the Andhra Pradesh (Telangana Area) District Boards Act 1955 (Act I of 1956)"

*Mr Speaker* Amendment moved (pause)

*Mr Speaker* The question is

"That in Clause 2,for the expression'the Hyderabad District Boards Act, 1955 (Hyderabad Act I of 1956) substitute the expression 'the Andhra Pradesh (Telangana Area) District Boards Act 1955 (Act I of 1956) "

The amendment was adopted

*Sri P Ranga Reddy* I beg to move

"That in Clause 2, for the expression 'which was due to expire on the 1st October 1956, shall not be deemed to have expired on that date and' substitute the expression 'which commenced on the 1st October, 1956 "

*Mr Speaker* Amendment moved (pause)

*Mr Speaker* The question is

"That in Clause 2, for the expression 'which was due to expire on the 1st October 1956,shall not be deemed to have expired on that date and'substitute the expression 'which commenced on the 1st October, 1956 "

The amendment was adopted

*Mr Speaker* The question is

"That Clause 2, as amended, do stand part of the Bill

The motion was adopted

Clause 2, as amended, was added to the Bill

*CLAUSE 3*

*Mr Speaker* The question is

"That Clause 3 do stand part of the Bill"

The motion was adopted

Clause 3 was added to the Bill

*CLAUSE 1*

*Mr Speaker* The question is

"That Clause 1 do stand part of the Bill"

The motion was adopted

Clause 1 was added to the Bill

*PREAMBLE*

*Mr Speaker* The question is

"That the Preamble do stand part of the Bill"

The motion was adopted

The Preamble was added to the Bill

*Sri P Ranga Reddy* I beg to move

"That the Andhra Pradesh District Boards (Extension of Term of Office of Members) Bill, 1961, be read a third time and passed"

*Mr Speaker* Motion moved (pause)

*Mr Speaker* The question is

"That the Andhra Pradesh District Boards (Extension of Term of Office of Members) Bill, 1961, be read a third time and passed"

The motion was adopted

*BUSINESS OF THE HOUSE*

శ్రీ పి సుందరయ్య అధ్యక్షా Sugarcane Cess Bill 9వ తేదీన తీసుకోవచ్చు

మిస్టర్ స్పీకర్ 7 వ తేదీన తీసుకుందాము మళ్ళీ Council కు కూడ వెళ్ళాలి

శ్రీ పి సుందరయ్య దానికి పెద్ద controversy వుండవలసిన అవసరం లేదు చాలవరకు unanimity వున్నది 9 వ తేదీన వేస్తే ఫరవాలేదని ఆ మంత్రిగారు కూడ అన్నారు

శ్రీ ఎ రంగారెడ్డి అది 9 వ తేదీన తీసుకునేటట్లయితే ఈ పంచాయితీ బిల్లు యింకా కొంచెం ముందు తీసుకుంటే బాగుంటుందనుకుంటాను

మిస్టర్ స్పీకర్ తేగలిగితే యింకా advance గా తెండి

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి Sugarcane Cess Bill 9 వ తేదీన తీసుకుందాము

శ్రీ కె ఎల్ నరసింహారావు సెలక్టు కమిటీ రిపోర్టు యిచ్చిన బిల్లులు యింకా అసెంబ్లీలో pending గా వున్నాయి అవి ఎందుకు రావడంలేదో ?

మిస్టర్ స్పీకర్ వస్తాయి మొన్న బిజినెస్ కమిటీలో చూశాము అవ్వి కూడ వస్తాయి

*HALF-HOUR DISCUSSION ON LEGISLATIVE ASSEMBLY QUESTION NO 79*

*re Supersession of Samalkot Municipality*

*Mr Speaker* Rule 62 of the Assembly Rules regarding half hour discussion reads as follows —

(1) "The Speaker shall allot half an-hour not later than three days after 5 p m or after the conclusion of the business of the day, whichever is earlier, for raising discussion on a matter of

sufficient public importance which has been the subject of a question of that day, oral or written, and the answer to which needs elucidation on a matter of fact

(2) A member wishing to raise a matter shall give notice in writing to the Secretary immediately after the question, hour, intimating his desire for raising discussion on the matter in question

(3) The Speaker shall decide whether the matter is of sufficient public importance to be put down for discussion, and may not admit a notice which may in his opinion, seek to revise the policy of Government

(4) If more than two notices have been received and admitted the Speaker shall decide which of them will be taken up for discussion

(5) There shall be no formal motion or voting before the Assembly The member who has given notice may make a short statement and the Minister concerned shall reply shortly Any member may be permitted to put a question for the purpose of further elucidating any matter of fact.. "

*శ్రీ ఎ సత్యనారాయణ (సామర్లకోట) అధ్యక్షా, 24-6-60 వ తేదీన సామర్లకోట మునిసిపల్ కవున్సిలును ఎందుకు రద్దుచేయకూడదో సంజాయిషీ చెప్పాలని నాలుగునేరాలను ఆరోపించి ఒక show cause notice ఇచ్చారు ఇస్తూ నాలుగు నేరాలకు సంబంధించిన references అందులో వ్రాసారు ఒకటి, మునిసిపల్ కమిషనర్ పంపిన 2-10-59 తేదీగల జాబు, రెండు I G of L A పంపిన 14-10-59 వ తేదీగలజాబు మూడు గ్రామసేవాసంఘం-కాంగ్రేసు పేరుతో మునిసి

పల్ ఎలక్షన్సు conduct చేయకూడదనే ఆచారం ఉందికనుక గ్రామసేవాసంఘం అని పేరు పెట్టుకున్నారు—వారు పంపిన 15–10–59వ తేదిగల జాబు నాలుగు I G of L A పంపిన 4–11–59 వ తేదిగల జాబు, అయిదు టి వీర్రా and others వ్రాసిన 18–12–59వ తేదిగలజాబు, ఆరు, I G of L A వ్రాసిన 23–2–60వ తేదిగల జాబు ఈఆరు జాబులలో వుండే అంశాలను దృష్టిలో పెట్టుకొని నాలుగు ఆరోపణలను మీమీద ప్రయోగించి show cause notice ఇస్తున్నాము అన్నారు ఆ నాలుగు ఆరోపణలేమిటంటే—ప్రతిపక్షసభ్యులు—అనగా, అది కమ్యూనిస్టు మెజార్టీగల కవున్సిలు కనుక కాంగ్రెసుసభ్యులు అక్కడ ప్రతిపక్షసభ్యులు—ఉన్నవార్డులలో పనులు చేయడంలేదనేది మొదటిది రెండు-రిజిష్టర్డు కంట్రాక్టర్లను తిరస్కరించి మీకు ఇష్టమైన కంట్రాక్టర్లకు కంట్రాక్టుపనులు ఇస్తున్నారని, ప్రభుత్వప్లీడరు ఇచ్చిన సలహాను తిరస్కరించి ఒకా క దావాలో మీరు అప్పీలుచేశారు అనేది మూడవ ఆరోపణ తరువాత అక్కడవున్న కార్మికసంఘం ట్రేడ్‌యూనియన్ యొక్క స్వంతభవనం కాంపౌండ్ గోడ కట్టుకుంటూ Highways స్థలాన్ని encroach చేసారనేది నాలుగవ ఆరోపణ చేసారు ఇందులో మొదటిఆరోపణ ప్రతిపక్ష సభ్యుల యొక్క వార్డులలో పనులు జరగడంలేదనేవిషయం ఇందులో 32 వేల రూపాయలు కిమ్మతుగలిగిన Capital works కు అనుయాయులకు ఎక్కువపని చేయించుకున్నారని వారు ఆరోపణచేసారు ఈపత్రం వచ్చినతరువాత ఈ 32 వేల రూపాయలు ఏ Capital works కు సంబంధించినవా అని చాలాశ్రమపడి వెదకడానికి కృషిచేసారు అనేక works లో ఏవి ఈ 32 వేలకు సంబంధించినవో తెల్పడమనేది కవున్సిలుకు సాధ్యంకాలేదు కమిషనరుకు కూడా సాధ్యంకాలేదు అంతేకాక మరొక 11 works 28 వేలరూపాయల కిమ్మతు కలిగినవి మీరుచేసి అందులో 550 రూపాయలు కిమ్మతుకలిగినవి మాత్రమే కాంగ్రెసుసభ్యుల వార్డులలో పనిచేశారట అని కూడా మొదటిఆరోపణలో రెండవ భాగంగా చెప్పారు ఈరెండవభాగానికికూడా ప్రత్యేకంగా ఏ పద్దుకు సంబంధించినదిఅ నేది తెల్సుకోవడం అనేది పెద్దజాబితాలో వారికి సాధ్యంకాలేదు అందువల్ల ప్రభుత్వానికి వెంటనే వారు వ్రాసారు-వాటివివరాలు మాకు పంపించవలసింది అని ఈ ఒక్కపద్దు వివరాలేకాకుండా మొత్తం నాలుగుఆరోపణలకు పునాదిఅయిన పత్రాలు references ను పురస్కరించుకుని మీరు మామీద చర్యతీసుకోబోతున్నారో వాటినకళ్ళు పంపించవలసిందని కోరారు కోరితే వారు పంపించలేదు పంపించకుండా వారు ఇచ్చిన సమాధానం ఏమిటంటే, చట్టంప్రకారం, రూల్సుప్రకారం ఆ కాపీలను మీకు పంపించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఏమీలేదుకనుక మేము పంపించము అని మీకు ఇష్టంవచ్చిన సమాధానం చెప్పండి తరువాత మాకుతోచిన చర్య తీసుకుంటామని అన్నారు ఇది మొదటి నేరానికి సంబంధించిన వివరం రెండవది రిజిష్టర్డు కంట్రాక్ట

ర్లను కాదని పై వారికి కంట్రాక్టులను ఇస్తున్నారు ఇది ఒక నేరం అని చెప్పారు అసలు చట్టంలోనే వెయ్యిరూపాయిలు అంతకు దిగువ పనులుపుంటే నామినేషన్ పద్ధతిమీద ఇచ్చేఅవకాశం కవున్సిలుకుఉంది ముఖ్యంగా కంట్రాక్ట్సు కమిటీకి దానిని పురస్కరించుకొని ఆగ్రామంలో కూలిపని చేసుకుంటూ మెజార్టీగాఉన్న హరిజనులు కంట్రాక్టు సహకారసంఘాలు పెట్టుకొని మాకు కంట్రాక్టులు ఇవ్వాలని కంట్రాక్టు కమిటీవద్దకు రాయబారం వచ్చారు అందులో కమిషనర్ ఒకసభ్యుడు మునిసిపల్ చైర్మన్ ఒకసభ్యుడు Elected member ఒక్కడు మొత్తం ముగ్గురుసభ్యులు వారు ఒక ఏకగ్రీవమైన తీర్మానంచేసారు అనగా, కమిషనర్ కూడా అతనుకూడా అభ్యంతర పెట్టలేదు ఇది న్యాయమైనకోరిక అందుచేత వారికిఇద్దాము పేదవారు హరిజనులు ఇంతాచేస్తే పెద్ద కంట్రాక్టులు కావుకదా అనే ఉద్దేశంతో ఏకగ్రీవమైన తీర్మానంచేసి వెయ్యిరూపాయిలు తక్కువ పెట్టుబడి ఉన్నవి వారికిచ్చారు అయితే పెద్దకంట్రాక్టర్లకు ఎందుకు ఇవ్వకూడదనే అంశము వారు చెబుతున్నారు ఒకవేళ ఇందులో ఏమైనా పొరపాటుఉన్నా సవరించవలసింది ఉన్నా చట్టంలోనే ఆ తీర్మానాన్ని రద్దుపరచ జిల్లాకలెక్టర్ చర్య తీసుకొనే అవకాశం ఉంది అటూ జిల్లాకలెక్టర్ ఏమిచేయలేను ఆయనకాకపోయినా ప్రభుత్వంకూడా ఒక ప్రత్యేకతీర్మానాన్ని కాన్సిల్ చేసే అధికారం ఉంది అట్లా కొన్నిసందర్భాలలో ఇదివరకు చేసారు ఇపుడుకూడా ఆ విధంగా చేయవచ్చును అట్లాకాకుండ సూపర్ సెషన్‌వరకు పోయారు ఇందులో మరొక చిన్న న్యాయమైన పాయింటుఉంది అసలు, కవున్సిలు యావత్తుగా ఈ కంట్రాక్టు విషయాలు మొదటి నుంచి చివరవరకు చర్చించి నిర్ణయాలుచేయరు అక్కడఉండే ఆచారం మొత్తం రాష్ట్రంలోవుండే ఆచారం ఏమిటంటే—అన్ని మునిసిపాలిటీలలోను కంట్రాక్టుకమిటీ ఉంటుంది ఇవన్నీ అక్కడ ముగ్గురే స్థిరపరుస్తారు వాటిని కవున్సిల్లో ఆమోదిస్తారు ఆకమిటీని సరదాగా వారంతటవారు ఏర్పాటుచేసుకున్నదికాదు అది ఒక Statutory Committee చట్టంలో ఒకభాగం ఈ కమిటి తప్పుగా చేస్తున్నదని తోస్తే దానిని రద్దుచేయడం న్యాయంకాని మొత్తం కవున్సిలునే రద్దుచేయడంలో న్యాయం ఏమాత్రంలేదు మూడవది, ఒకానొక దావాలో ప్రభుత్వప్లీడరు ఇచ్చిన సలహాకు వ్యతిరేకంగా మీరు అప్పీలుచేసారని, కవున్సిలుయొక్క డబ్బును దుర్వ్యయం చేసారని మూడవ ఆరోపణ రాజమండ్రిలోవున్న ప్రభుత్వప్లీడర్ అప్పీలుచేయవద్దు అనిచెప్పిన మాట వాస్తవమే అది కవున్సిలు రికార్డులోనే ఉన్నది కాని కవున్సిలుకు ఒక Legal Adviser ఉన్నారు ఆయనకూడా కాకినాడలో గవర్నమెంటు ప్లీడరే ఆయన వ్రాసినఉత్తరంకూడా కవున్సిలు రికార్డులోఉంది చాలాబలమైన కారణాలున్నవి కనుక తప్పకుండా అపీలుచేయాలని సలహాఇచ్చారు

సరే, Council, సలహా పురస్కరించుకొని appeal చేశారు చివరకు కవున్సిల్ నెగ్గింది ఆ విషయంగురించి అదే సమాధానం నాలుగువది ఏమంటే

అక్కడఉన్నటువంటి కార్మిక సంఘంవారు ఆఫీసుకోసను స్థలాన్ని తీసుకొని అక్కడ బిల్డింగుకట్టుకుని దానిచుట్టూ కాంపౌండు గోడను కట్టినప్పుడు పైవేసవారి స్థలంలో మీరు encroachment చేసినారు కనుక దీనిని పడగొట్టుకోవలసినది లేక పోతే మేము పడగొట్టుతాం అని కమిషనరుగారు నోటీసు యిచ్చినప్పటికి

మిస్టర్ స్పీకర్ ఒకమాట ఇందాక నేనుచెప్పిన బిల్లుగురించి గవర్నర్ గారు Regional Committee కి పోవలెనని ఉత్తరవు యిచ్చినట్లయితే యీ లోపలనే Regional Committeeకి పంపించడానికి మీకు అధికారం యిస్తున్నా ఎందుకంటే అప్పుడు మళ్ళా పెట్టుకోడానికి కష్టం అక్కరలేదంటే పదవ తేదీన పూర్తి చేస్తాం That is the modification

శ్రీ డి సంజీవయ్య ఏమైనప్పటికి 7వ తారీఖున వచ్చేటట్లు చూద్దాం

శ్రీ పి సుందరయ్య రీజియనల్ కమిటీకి పోవాలని గవర్నర్ యిచ్చినఆర్డర్ యిక్కడ చదవాలి చదువకుండ పోవచ్చునని అనకూడదు

* *Mr Speaker* I shall read it here ఎల్లుండివచ్చినాసరే, యిక్కడ చదివినవెంటనే Regional Committeeకి పంపవలసినదే వారు అక్కరలేదంటే పదవతారీఖున వస్తుంది

శ్రీ ఎ సత్యనారాయణ అధ్యక్షా, నాలుగవ ఆరోపణలో అక్కడవున్న కార్మికసంఘంవారు ఒక సొంతబిల్డింగు కట్టుకుంటే దానిచుట్టూ కట్టుకున్న కాంపౌండు గోడకు encroachment జరిగింది అందువల్ల ఆ గోడను పడగొట్టి వెనక్కు పోవలసినదని మునిసిపల్ కమిషనర్ ఒకఆర్డర్ pass చేస్తే అది అమలుజరుపకుండా కవున్సిలువారు అడ్డుపడ్డారని నాలుగవఆరోపణ దీనివ్యవహారం ఏమంటే, కమిషనర్ ఆర్డర్ పంపించినమాట వాస్తవం దానిమీద ఆవర్కర్స్ యూనియన్‌వారు ఒక appeal చేసినారు ఆ appealలో ఇది మొత్తం లైనులైనంతాయా– యీ పద్ధతిలో ఎన్నోనందల సంవత్సరాలనుంచి వున్నది ఇదిమీరు పడగొట్టించినట్లయితే అనేక బిల్డింగ్సు పడగొట్టవలసివస్తుంది కొంచం ఆలోచించి సరే పడగొట్టాలంటే పడగొడతాం అని అందులో ఇంకా మరికొన్నివిషయాలు P W D Highways కి refer చేసి ధృవపరుచుకొని తరువాత చర్య తీసుకోవలెనదని కొన్నిఅంశాలు ఉదహరిస్తూ అప్పీలుచేశారు ఈ అప్పీలును 28–7–60 తారీఖున అప్పీలుమీద ఒక Note వ్రాసి కమిషనరు కవున్సిలులో పెట్టాడు ఇది నాఆర్డరుమీద అప్పీలువచ్చింది, ఆ అప్పీలును దానిపై తన Note వ్రాసిపెట్టాడు ఆ Noteలో ఏమిఉంది? ఈసందర్భంలో కలెక్టర్

గారియొక్క ఆర్డర్లకోసరము డివిజనల్ ఇంజనీరుయొక్క instructions కోసము నేను వేచియున్నాను అనిఉన్నది ఆ stage లో మాత్రం అది ఉన్నది ఆ సందర్భంలో ఆ Note చదివి కమిషనరుచెప్పిన పంచాయతీ ఏని కవున్సిలుచేసిన తీర్మానం ఏమంటే- సరి, యీ అప్పులులోవుండే అంశాలన్నీ రుజువుపరచుకుని కలెక్టర్ గారి ఆర్డర్ వచ్చిన తరువాత next meeting లో మాకవున్సిలులో పెట్టవలసినదనిమాత్రం తీర్మానం చేశారు ఆ తీర్మానమే ఒకనేరారోపణ అయినది show cause notice లో, కవున్సిలు చేసిన తీర్మానం అంతమాత్రమే కావి ఒకవేళ ఆగోడను పడగొట్ట దలచుకుంటే తాము పడగొట్టివేయవచ్చును లేదా కలెక్టర్ ఆర్డర్ యిచ్చి పడగొటించి వేయవచ్చు ప్రభుత్వం ప్రత్యేక ఆర్డర్ యిచ్చి పడగొట్టించవచ్చు కావాలంటే కాని అది ఒక కారణంగాచెప్పి మొత్తం కవున్సిలును అంతా రద్దుచేయడంమాత్రం తీవ్రమైన అనవసరమైన చర్య నాలుగు ఆరోపణలు కలిగిన ఆరు references వారికి ఇవ్వమంటే ఇవ్వకుండా నేరముల basis ఏమిటో తెలియచెప్పకుండా proceed అవడం తీవ్రమైన చర్యతీసుకోవడం, ప్రభుత్వంపట్ల న్యాయం కాదుకనుక అనిచెప్పి హైకోర్టులో Writ వేశారు కవున్సిల్ ఈ Writ హైకోర్టువారు కొట్టేశారు ఏమని వారుఏమన్నారంటే ఆరుపత్రములలోని I G నుంచి వచ్చినవి మూడు, కమిషనర్ దగ్గరనుంచి వచ్చినది కట ఈ నాలుగూ privileged documents అన్నారు ప్రభుత్వం కావలిస్తే ఇవ్వవచ్చును, ఇవ్వకపోతే ఇవ్వకపోవచ్చు ఇచ్చితీరవలెననే బలవంతంలేదు పోతే రెండుకదా మిగిలినవి ఆ రెంటికి ఏమిసమాధానం చెప్పవలసినది ఆరోపించిన నేరములకే గాని references కి సమాధానం కాదుకదా అని Writ కొట్టేశారు తరువాత ప్రభుత్వం చర్య తీసుకున్న తరువాతకూడా మళ్ళీ కవున్సిలువారు ఒక Writ వేశారు దానినికూడా కొట్టివేశారు అందులోచెప్పిన అంశం ఏమంటే చేసినటువంటి ఆరోపణలలో ఒకటి, రెండు ఆరోపణలుమాత్రమే నిలిచి మిగిలిన 3-4 ఆరోపణలు ప్రభుత్వమే ఉపసంహరించుకున్నది అంటేఏమిటి? గవర్నమెంటు ప్లీడరుకి సంబంధించి సలహాను తిరస్కరించినవిషయం సూపర్ సెషన్ ఆర్డరులో తగ్గించుకున్నారు కాంపౌండుగోడచే దురాక్రమణ చేసినారు అనే ఆరోపణ ఉపసంహరించుకుంది ఇకపోతే రెండు charges పైన మాత్రం సూపర్ సెషన్ చేశారు ఆ రెండు ఏమంటే ప్రతిపక్షాల వార్డులో పనులు సరిగా చేయడంలేదు అనీ, రిజిస్టర్డు కంట్రాక్టర్లకు పనులు ఇవ్వడంలేదనీ యీరెండు ఆరోపణలపై దర్యాప్తుచేస్తున్నామని చేసినారు అయితే యీరెండుఆరోపణలు న్యాయమైనవా సూపర్ సెషన్ వరకు వెళ్ళడానికి తగినటువంటివా అనే అంశాలను కోర్టువారు విచారించవలసివస్తే చట్టంలోని 41వ సెక్షనులో మాకు కొన్నిప్రతిబంధకాలు ఉన్నాయి అన్నారు హైకోర్టువారు ఏమంటే వారు సూపర్ సెషన్ చేసేటప్పుడు ప్రభుత్వానికి వారు satisfy అయితే చాలుఅని ఉన్నది Satisfy అయితే అనగా subjective satisfaction తప్ప objective evidence అక్కరలేదు అందువల్ల

మేము ఈ యీ విషయంలో కలుగజేసుకునే అవకాశం ఏమాత్రం లేదు కనుక యీ ఎవరి సెషన్ చెల్లుతుంది అన్నారు ఇదే జరిగినవిషయం

శ్రీ ఎ సుందరయ్య వారు అన్ని వివరాలు చెప్పారు దాని conclusion మాత్రమే శాసనసభ దృష్టికి తీసుకొనిరావలసి వున్నది ప్రతిపక్షము చేతులలో వున్న మునిసిపాలిటీ అనండి పంచాయితీలనండి ఏదో ఒక సాకు దొరికితే రద్దుచేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతోంది సామర్లకోట మునిసిపాలిటీ సక్రమముగా పని చేస్తున్నదా, దీని కొనసాగించినట్లయితే ఇతర పనులు సాగకుండా ప్రజలకు నష్టము కలుగుతుందా అనేది ఏమాత్రం కాకుండా ఇది కమ్యూనిస్టుల చేతులలో వుండి దీని లోని అత్యధిక సభ్యులు కమ్యూనిస్టు సభ్యులు వీరి చేతులలో ఏమీ వుండకూడదు అని చెప్పి ఆ ఉద్దేశముతో ఏదో నేరము దొరకపోయినా ఏదో చిన్న పాయింటు తీసుకొని రద్దుచేయాలనే దృష్టితో సామర్లకోట మునిసిపాలిటీని supersede చేయడం తప్ప మరొకటి కాదు ఈ విధానము కమ్యూనిస్టులతో ఆరంభమయింది ఆఖరుకు కావలి మునిసిపాలిటీని రద్దుచేయడము వారు Writ తెస్తే ఉపసంహరించుకోవడం జరిగినది ఈ విధముగా ప్రతి చిన్న విషయములోనూ జోక్యము చేసుకొంటున్నది పక్షపాత బుద్ధితో తన చేతులలో లేనిది అయిన సరే డొంకతిరుగుడు కారణమైనా పెట్టి దానిని రద్దు చేసే పద్ధతికి స్వస్తి చెప్పాలని శాసనసభకు చెప్పదలచుకొన్నాను

*పురపాలన పశుపోషణ మత్స్యపరిశ్రమశాఖల మంత్రి (శ్రీ యమ్ నరసింగ రావు) అధ్యక్షా, గౌరవ సభ్యులు చర్చ ఆరంభం చేసుకొంటూ నా పని చాల సులభము చేశారు ఎందుకు ఈ మునిసిపాలిటీని రద్దుచేశారు అనే charges వా case చెప్పారు High Court లో అయిన తీర్మానము చెప్పారు కనుక నా పని సులభము అయింది ప్రతిపక్ష నాయకులయిన శ్రీ సుందరయ్యగారు చెప్పిన ముఖ్యవిషయము ఒకటే ప్రతిపక్షము మెజారిటీలో వున్న సంస్థలను అది మునిసిపాలిటీ అనండి పంచాయితి అనండి వాటిని మాత్రమే రద్దు చేస్తున్నారు ఇక్కడ indiscriminate గా పని చేస్తున్నారు అనేది వారి ముఖ్యమైన charge అది charge అనండి ఏమైన అనండి వారు చెప్పిన విషయము అది ప్రభుత్వము మునిసిపల్ ఆక్టు ప్రకారం satisfy కావాలి ఒక కౌన్సిల్ చట్ట ప్రకారం పనిచేస్తున్నదా లేదా వారికి ఇచ్చిన అధికారాలను ఉపయోగ పరుస్తున్నదా లేక అధికార దుర్వినియోగం జరుగుతున్నదా లేక దొరికిన దానికంటె ఎక్కువ ఉపయోగిస్తున్నదా అనే విషయాలలో ప్రభుత్వము satisfy కాకపోతే ఏచర్య అయినా తీసుకోవచ్చు ఇలా supersede చేయబడిన వాటన్నింటిలో కూడ Andhra Pradesh District Municipalities Act యొక్క 41 వ సెక్షన్ క్రిందనే చర్య

తీసుకోబడింది అయితే ఈ case లో గల వారిమీద ఒక representation వచ్చింది Abuse of power జరిగిందని వారి అధికారాలకంటె exceed అవుతున్నారని కొన్ని complaints వచ్చినవి ఎవరయినా గాని కాంగ్రెసువారు వస్తేవింటారు కమ్యూనిష్టులు వస్తే వినరు అన్నారు ఎవరయినా సరే వచ్చి చెప్పినపుడు enquiry చేయించి వున్న విషయాలు తెలుసుకోనడం ప్రభుత్వముయొక్క బాధ్యత అని Regional Inspector, Director of Local Administration దానిని తెలుసుకొన్నారు ఎంతవరకు సత్యము అనేది పరిశీలించి రిపోర్టులు పంపించారు ఆ రిపోర్టులు వచ్చిన తరువాత 'show cause notice' ఇచ్చారు వారు దానికి జవాబు ఇచ్చారు ఇవన్నీ examine చేసి legal advice దీని మీద చర్య తీసుకోన వాలుతామా లేదా అని రీసుకొన్నారు అప్పుడు చర్య తీసుకొన్నారు నాల్గింటిలో రెండు కారణాలు ముఖ్యమైనవి నేను మూడు అనవచ్చు వారుఒప్పుకోనీ ఒప్పుకోక పోనీ రెండు వార్డులలో తప్ప తతిమ్మా వార్డులన్నిటిలో కూడ వారి గ్రూపుకి సంబంధించిన వారిలోను వారి పార్టీకి సంబంధించని వారిలోను పైసలు దఖలుపెట్టినారు Capital works, maintenance అనేవి కాదు మాకు వచ్చిన లోగట్టాను బట్టి ఇది ఇట్లా జరిగిందనేది తెలుస్తున్నది 16 మంది రిజిష్టరయిన కంట్రాక్టర్లు వున్నారు అందులో ముగ్గురికే ఎందుకు ఇవ్వాలి తతిమ్మావారికి కింకేవరికన్నా ఇవ్వవచ్చునుకదా Legal advice పై ఆ కేసు పెట్టడం తరువాత అప్పీలు అది అంత ముఖ్యమైనది కాదు ఒక ట్రేడు యూనియన్‌కు పెర్మిషన్ ఇవ్వడం పెర్మిషన్ లేకుండా compound wall కట్టడము తరువాత కమీషనరు కూలగొట్టడానికి ఆర్డర్సు ఇవ్వడము ఆ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ఆఫీసు వేరయ్యి సామర్లకోట మునిసిపాలిటి చైర్మన్‌గారు తతిమ్మా ఆఫీసు వేరయ్యి అక్కడ కూడ ఆఫీసు వేరయ్యిగా వున్నారు కమీషనరు పెర్మిషన్ లేకుండ compound wall కట్టించడం ఇక్కడ complaint వస్తే కొట్టివేయడము అది అన్నింటికంటె తప్పు అని మనవిచేస్తున్నాను

శ్రీ ఎ సత్యనారాయణ —దానిమీద press చేయలేదుకదా

శ్రీ యమ్ నరసింగరావు ఆ కారణముచేత దానిని ఒక సంవత్సరం వరకు రద్దుచేయమన్నారు

శ్రీ ఎ సుందరయ్య గవర్నమెంటు ఒక నేరాన్ని ఆరోపించి ఆనేరాన్ని తామే ఉపసంహరించుకొన్న తరువాత ఈ రోజున ప్రభుత్వము ఏ నేరాలనయితే supersession order లో చేర్చొన్నారో అవి ప్రధానము కాదు, ఏ నేరాలనయితే ఉపసంహరించుకొన్నారో అవి ప్రధానమని చెప్పడం సక్రమముగా వుందా ?

శ్రీ యం. నరసింగరావు :- ప్రభుత్వ మాలోచనచేసి legal advice తీసుకొని అప్పుడు రద్దుచేయమన్నది నవంబరు 1960 లో జరిగింది. ఒక సంవత్సరం కోసము ప్రభుత్వము తీసుకొన్న చర్య సక్రమముగా వుందని నమ్ముతున్నాను. కమ్యూనిస్టులు మెజారిటీలో వున్న సంస్థలనే రద్దుచేస్తున్నారని శ్రీ సుందరయ్యగారు శలవిచ్చారు. అది సరికాదని మనవిచేస్తున్నాను. 3, 4 ఉదాహరణలు చెప్తాను. విశాఖ పట్టణములోను తిరుపతిలోను కమ్యూనిస్టులు మెజారిటీలో లేరు. తెలంగాణా లోని కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి పరకాలలో కూడ కమ్యూనిస్టులు మెజారిటీలో లేరు. కాంగ్రెసువారే మెజారిటీలో వున్నారు. ప్రభుత్వము గ్రూపు దృష్టితోను పార్టీ దృష్టితోను చేయలేదు. ప్రభుత్వానికి గ్రూపు అని పార్టీ అని ప్రత్యేక వైఖరి లేదు.

మిస్టర్ స్పీకర్ :- రేపు 8-30 గంటలకు కలుసుకొందాము.

(The House then adjourned till Half-Past Eight of the Clock on Wednesday, the 2nd August 1961